288) ఆనందభైరవి

ప|| యేడకేడ నాగుణ మెఱుగని వాడవా | యీడువెట్టుకొనే నంటే నెంతదాన నేను ||

చ|| వలపెఱిగి నీవేవచ్చి నన్నేలుట గాక | పిలిపించగల నాపెను దొరవు |
తలప దెలిసి మాట తగ నీ వాడుట గాక | పలికించ నోపుదునా పంతగాడవా ||

చ|| వొడబాటు దలచక వొగి నన్నేలుదుగాక | వొడి వట్టవచ్చునా వున్నతుడవు |
బడలిక జూచి నీవేపైకొని కూడుదుగాక | అడుగదగవా కౌగి లప్పుడే నిన్నును ||

చ|| సేయసేయగా జూచి సేసలు వెట్టేవుగాక | వాని చెప్పుకో వసమా దేవుడవూ |
శ్రీవేంకటేశ నీవే చేకొని పెండ్లాడితివి | భావించ నాకు దరమా పంతగాడవు ||